**పుట : 9-11, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## అత్తగారు - కొత్తకోడలు

ఒక గ్రామంలో రత్తమ్మ అనే ఒకావిడ ఉంది. ఆవిడ పరమ గయ్యాలి. ఆమెతో ఎవ్వరికీ పొత్తుకుదిరేదే కాదు. కనిపించిన ప్రతివారితో, ఏ విధంగా తగువు పెట్టుకుందామా? అని ఎదురు చూస్తుండేది.

రత్తమ్మకి 'నాగులు' అనే ఒక కొడుకు ఉన్నాడు. అతనికి యుక్తవయస్సు రాగానే పెళ్ళి చేయాలన్న ఉద్దేశ్యంతో, పెళ్ళి సంబంధాలు వెతకటం మొదలుపెట్టింది.

నాగులు చాలా మంచివాడు. ఆ గ్రామంలోనే ఉంటున్న జాక ధనవంతుని యింట్లో, పనిచేస్తూ, డబ్బు సంపాదించెడివాడు. నాగులు అందంగా కూడ ఉంటాడు. అందువలన , అతనిని పెళ్ళిచేసుకోవాలని, చాలా మంది ఆడపిల్లలు ఉభలాటపడేవారు. కానీ, నాగులుని పెళ్ళిచేసుకునీ, రత్తమతో బాధపడలేక, మానుకున్నాడు.

చివరికి, ఆ గ్రామంలో వాళ్ళెవరూ, రత్తమ్మ కొడుక్కి, పిల్లనివ్వటానికి ఒప్పుకోలేదు. కానీ, రత్తమ్మ సంగతి తెలియని ప్రక్క గ్రామం వాళ్ళు ఒకళ్ళు, పిల్లనిస్తామని వచ్చారు. పిల్లపేరు నర్మద. పిల్ల కూడా అందంగా ఉండుటవలన రత్తమ్మ పెళ్ళికి వెంటనే ఒప్పుకుంది.

తర్వాత వారం రోజులకే పెళ్ళి జరిపించేసి, కోడల్ని కాపురానికి తీసుకువచ్చింది రత్తమ్మ. కొత్తకోడలు ఆవటము వలన, రత్తమ్మ కోడల్ని ఏమీ అనకుండా, జాక వారంరోజులపాటు బాగానే చూసుకుంది. తర్వాత, యింటిచాకిరి అంతా కోడలిచేతే చేయించడము మొదలుపెట్టింది. కోడలికి తిండికూడా సరిగ్గా పెట్టటము మానేసింది. ప్రతిదానికీ, ఏదోవిధంగా సాధిస్తూ ఉండేది! ఏనుగులాంటి మనిషి, పీనుగులా అయిపోవటము చూసి నాగులు, ఒకరోజు తన భార్యతో, ''నర్మదా! తిండి సరిగ్గా తినటం లేదా? యింత సన్నగా అయిపోయావు? మీ వాళ్ళ గురించి, ఏమైనా బెంగపెట్టుకున్నావా? లేకుంటే, మా అమ్మ నిన్ను అన్నము పెట్టకుండా ఏమైనా బాధపెడుతోందా?'' అని అడిగాడు.

తన తల్లిమీద చాడీలు చెప్తోందని, అనుకుంటాడేమోననీ

''అబ్బే, ఏం లేదండీ! నేను బాగానే ఉన్నాను! మీ కళ్ళకు చిక్కిపోయినట్లుగా కనిపిస్తున్నానేమో?'' అంది తడబడుతూ.

ఒకరోజు రాత్రి అత్తా కోడళ్ళిద్దరికీ ఎలాగో పొత్తుకుదిరింది.

''అమ్మాయి! మనమిద్దరము కలిసి అప్పడాలపిండి విసిరి. అప్పడాలు చేసుకుందామే?'' అంది రత్తమ్మ.

''సరే అత్తయ్యా, చేసుకుందాము'' అంది నర్మద. ఇద్దరూ కలిసి అప్పడాలపిండి విసరటానికి తిరగలివేసి చెరోవైపూ కూర్చున్నారు. ఇద్దరూ విసురుతున్నారు.

పిండి తానే బాగా విసురుతున్నానంటే, నేనే బాగా విసురుతున్నాని అత్తా కోడళ్ళు ఇద్దరూ గొడవపడ్డారు. ఆ ఘర్షణక్రమంa పెద్దదయింది.

పనికి వెళ్ళిన నాగులు యింకా రాలేదు.

వీరిద్దరి గొడవ అంతా వింటున్న దొంగ యిదే సమయం కదా, అనీ వాళ్ళ ప్రక్క నుంచే మెల్లిగా లోపలికి ప్రవేశించాడు. ఎలాగయినా యిద్దరినీ బుట్టలో వెయ్యాలనుకున్నాడు.

''అమ్మా! ఎందుకే అనవసరంగా తగవులాడుకుంటున్నారు యింక ఊరుకోండి?'' అన్నాడు.రి

రత్తమ్మ, తన కొడుకే అలా అంటున్నానడుకుంది.

''వినరా బాబూ! నీ పెళ్ళాం కూతలు, నేను ఎంతో కష్టపడి పిండివిసిరితే, అది తన ప్రతాపమే అంటోంది!'' అంది, రత్తమ్మ.

''అవునండీ, యిన్నాళ్ళూ పోనీలే ఎందుకనీ, మీరడిగినా, నేను అసలు నిజం చెప్పలేదు''. అని తన కష్టాలన్నీ చెప్పుకుంది.

''ఇదిగో, మీలో మీరు దెబ్బలాడుకోకుండా నేను చెప్పినట్లు చెయ్యండి. మీ యిద్దరిలోనూ, ఆ అప్పడాలపిండి ఎవరు ఎక్కువగా తింటారో, వాళ్ళే, పిండి విసరడం బాగా వచ్చినవాళ్ళు. ఊఁ ...., కానివ్వండి'' అన్నాడు దొంగ.

దొంగ అనటమే తడవుగా, అత్తాకోడళ్ళిద్దరూ, ఆ అప్పడాల పిండిని రెండు చేతుల్తోనూ, తీసుకుని, నోట్లోపోసుకున్నారు.

అప్పడాలపిండి నోట్లో పోసుకోగానే అత్తాకోడళ్ళిద్దరినోళ్ళూ అంటుకుపోయాయి.

పిండి బయటికిరాదు! లోపలికి పోదు! నోరు గట్టిగా అతుక్కుపోయింది.

దొంగ ధైర్యంగా పగలూ, బట్టలూ, సామాన్లు, తనక కావలసినవన్నీ చక్కగా సర్దుకుని, మూట కట్టుకుని ఉడాయించాడు.